క్లుప్తంగా

మున్సిపల్ కార్మికుల భిక్షాటన

ప్రొద్దుటూరు : స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శుక్రవారం 11వ రోజుకు చేరుకుంది. కార్మికులు భిక్షాటన చేసి, రోడ్డుపైనే భోజనం తిని నిరసన తెలిపారు. సమ్మెకు చైతన్య మహిళా సంఘం నాయకురాలు పద్మ, పీకేఎస్ నాయకుడు నాగేంద్ర మద్దతు తెలిపారు.

చేతిరాతపై శిక్షణ

కాశినాయన : మండలంలోని పిట్టిగుంట ఎంపీపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నారాయణ ఆధ్వర్యంలో చేతిరాతపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ప్రముఖ చేతిరాత నిపుణులు మల్లేశ్వర్‌రెడ్డి చేతిరాతపై గతంలో శిక్షణ ఇచ్చారు. శుక్రవారం విద్యార్థులకు చేతిరాతపై చేతిరాత పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ సర్టిఫికెట్లు అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలి

చాపాడు : అంగన్‌వాడీ వర్కర్ల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద శుక్రవారం అంగన్‌వాడీ వర్కర్లు చేస్తున్న నిరసన కార్యక్రమానికి సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి, పల్లవోలు రమణ తదితరులు పాల్గొన్నారు.

రైతుభరోసా, హెల్త్ క్లినిక్‌ల ప్రారంభం

బి.కోడూరు : మండలంలోని మున్నెల్లి గ్రామంలో శుక్రవారం సచివాలయం, రైతుభరోసా కేంద్రం, హెల్త్‌క్లినిక్‌లను ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం వృద్ధులకు వైఎస్సార్ పెన్షన్ కానుకను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ నాగరాజు, సర్పంచ్ గురయ్య, ఎంపీడీఓ భాస్కర్‌రావు, వైస్ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ దావీదు, ఎంపీపీ చెన్నమ్మ, మండల ఉపాధ్యక్షులు మాధవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు యోగానందరెడ్డి, ఏడీఏ మురళీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదిత్యరెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు పారాయణం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో విశ్వహిందూ పరిషత్, వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 5 గంటలకు లోకకళ్యాణార్థం 5000 మంది భక్తులతో సామూహికంగా విష్ణుసహస్రనామ పారాయణం చేయనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విష్ణు సహస్రనామ విశిష్టత పై బ్రహ్మశ్రీ కల్వకొలను శ్రీరామచంద్రమూర్తి, హిందూ జనశక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు లలిత్‌కుమార్, శివశక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు కరుణాకర్, ప్రధాన కార్యదర్శి కళ్యాణ్‌కుమార్‌లు పాల్గొని ఆధ్యాత్మిక ప్రవచనాలను చేస్త్రాన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చడమే లక్ష్యం

దువ్వూరు : రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని అడిషనల్ డీఎంహెచ్ఓ నాగ శశిభూషణ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని అన్నపుశాస్త్రుల పల్లెలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు. రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే పరమావధిగా ప్రజల చెంతకే వైద్య సేవలు అందించి రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరంలో 302 మంది రోగులకు డాక్టర్లు వికసిత, గాయత్రి, శ్రీలత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, సర్పంచ్ పుత్తా శ్రీనివాసులరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్లు సువర్ణ, రాజగోపాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వివేకానందుడి అడుగుజాడల్లో నడవాలి

చాపాడు : విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ స్వామి వివేకానందుడి అడుగుజాడల్లో నడవాలని మండల విద్యాధికారి రవిశంకర్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వామి వివేకానందుడి జీవిత చరిత్ర, ఆయన సూక్తులుతో ఫొటో ప్రదర్శన నిర్వహించారు. ఎంఈఓ రవిశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు వివేకానందుడి ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలనే ఉద్దేశంతో ఎంఈఓ-2 వంశీకృష్ణ ఆధ్వర్యంలో వివేకానందడి ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయించారన్నారు. తన తండ్రి రిటైర్డు పోస్ట్‌మాస్టర్ వీరబ్రహ్మం గత కొన్నేళ్ల క్రితం నుంచి వివేకానందుడి ఫొటోలను సేకరించగా, విద్యార్థులకు ఉపయోగపడేలా వీటిని ఏర్పాటు చేయటం ఆనందంగా ఉందని ఎంఈఓ-2 వంశీకృష్ణ తెలిపారు.

బహుమతులు పంపిణీ

ప్రొద్దుటూరు : ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన వారికి శుక్రవారం ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లికార్జునరెడ్డి బహుమతులు అందించారు. డిపో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ రూట్‌లో తిరిగిన బస్సులకు సంబంధించి డిసెంబర్ 31న లక్కీడిప్ తీసి విజేతలను ఎంపిక చేశామన్నారు. మొదటి బహుమతి మేఘన, రెండో బహుమతి మేరి, మూడో బహుమతి మోహన్‌రెడ్డిలకు శుక్రవారం బహుమతులు అందించామన్నారు.

మాటకు కట్టుబడి పింఛన్ పెంచాం

- వృద్ధులకు సంక్రాంతికి సీఎం జగన్ ఇచ్చిన కానుక పింఛన్ల పెంపు
- ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

బ్రహ్మంగారిమఠం : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చిన ముఖ్యమంత్రి దేశంలో మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. శుక్రవారం సోమిరెడ్డిపల్లె పంచాయతీలో నూతనంగా పెంచిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరోనాలోనూ సంక్షేమం ఆగలేదన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్‌ను రూ.3వేలకు పెంచామన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చకపోవడంతో ప్రజలు తిరస్కరించారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన వైఎస్సార్‌సీపీకి ప్రజలు పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి కానుకగా పింఛన్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్లను పెంచారని తెలియజేశారు.

తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం

మరమ్మతులకు నోచుకున్న బ్రహ్మంగారిమఠం తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో బద్వేల్ ఆర్డీఓ ఆకుల వెంకటరమణ, మైదుకూరు నియోజకవర్గం సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, తహసీల్దార్ సువర్ణాదేవి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, డీటీ జాన్స్, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, సర్పంచ్ రామయ్య, ఎంపీటీసీలు మనోహరాచారి, ఎల్లటూరి ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : తమ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం మున్సిపాలిటీ పరిధిలోని జిన్నా రోడ్డులో వైఎస్సార్ పెన్షన్ కానుకను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెంచిన పింఛన్ రూ.3వేలు అందుకుంటున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి జగన్ విడతల వారిగా వైఎస్సార్ పెన్షన్ కానుకను పెంచారన్నారు. వృద్ధులకు ఈ పింఛన్ డబ్బు ఎంతో ఊరటనిస్తుందన్నారు. పింఛన్ వయసును 65 ఏళ్ల నుంచి 60కి తగ్గించడంతో మరింత మందికి పింఛన్ అందిందని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్‌పీసీఏ మెంబర్ కాకర్ల నాగేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, కమిషనర్ వెంకటరమణయ్య, కౌన్సిలర్లు జిలాని బాషా, ముదిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, రేవతి, 19వ వార్డు ఇన్‌చార్జి నీలాపురం చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర కొట్టాలులోని నాలుగు రోడ్ల వద్ద జరిగిన వైఎస్సార్ పింఛన్ కానుక కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి ముఖ్య అతిథిగా హాజరై పింఛన్లను పంపిణీ ఈచేశారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటరమణయ్య, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, కోనేటి సునంద, 35వ వార్డు కౌన్సిలర్ పిట్టా బాలాజీ మాట్లాడారు. కార్యక్రమానికి కౌన్సిలర్లు ద్వార్శల భారతి, అరుణాదేవి, రావులకొల్లు అరుణ, అనిల్ కుమార్, డీలర్ అంజి, కోఆప్షన్ సభ్యుడు మల్లికార్జున ప్రసాద్, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ రాగా నాలగలక్ష్మి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అట్లూరులో..



పెన్షన్ అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధా

అట్లూరు : మండలంలోని స్త్రీశక్తి భవనంలో శుక్రవారం నిర్వహించిన వైఎస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేసి మాట్లాడారు. ఎంతో మంది వృద్ధులు ఆసరా లేక ఇబ్బంది పడేవారని ఇప్పుడు అలాంటి వారిముఖాల్లో మన ముఖ్యమంత్రి పెంచిన పెన్షన్‌తో చిరునవ్వులు చిందిస్తున్నాయన్నారు. మండల అధ్యక్షురాలు పొత్తపి రామాదేవి, మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి, అట్లూరు, వరికుంట, కామసముద్రం సర్పంచులు యల్లమ్మ, రమణయ్య, ఆర్వీ సుబ్బారెడ్డి, ఎంపీడీఓ సుజాతమ్మ, ఈఓపీఆర్డీ భాస్కర్‌బాబు, మండల నాయకులు పోతిరెడ్డి రెడ్డెయ్య, పొన్నటలు బ్రహ్మానందరెడ్డి, రమణయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

రాజుపాళెం : మండలంలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో సంజీవరాయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి భూమి పూజ చేయనున్నారు. అనంతరం వైఎస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమం కింద పలువురు పింఛన్ దారులకు పెంచిన పింఛన్‌ను రూ.3వేలు ఎమ్మెల్యే పంపిణీ చేయనున్నారు. ముందుగా రాజుపాళెంలో ఆధునీకరించిన పి.టంగుటూరు ప్రాథమిక సహకార సంఘం భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు చైర్మన్ నాగిరెడ్డి, సీఓ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు, ఆయా గ్రామస్తులు పాల్గొనాలని కోరారు.

నేడు పింఛన్ పంపిణీ

చాపాడు : చియ్యపాడు గ్రామంలో శనివారం వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు తెలిపారు. గ్రామంలో ఉదయం 8.30 గంటలకు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ముఖ్య అతిథిగా లబ్ధిదారులకు ప్రభుత్వం పెంచిన పింఛన్ డబ్బులు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం సాధ్యం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి

ప్రొద్దుటూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారానే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి తెలిపారు. స్థానిక 38వ వార్డుకు సంబంధించి 40వ సచివాలయం వద్ద శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. సచివాలయం పరిధిలోని సంక్షేమ పథకాల ద్వారా, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా జరిగిన లబ్ధిని మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, కోనేటి సునంద, మున్సిపల్ ఏసీపీ మునిరత్నం పాల్గొన్నారు.

అధ్యాపకులు మార్గ నిర్దేశకులు

మైదుకూరు : అధ్యాపకులు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులని మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాలలో గవర్నమెంట్ కాలేజీ అధ్యాపకుల సంఘం (జీసీటీఏ) ముద్రించిన క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీసీటీఏ జోన్-4 అధ్యక్షుడు డాక్టర్ పీవీ కృష్ణారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జీసీటీఏ సభ్యులు నవనీశ్వర్ రెడ్డి, నరసింహారావు, అయ్యవారు రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుభాన్ సాహెబ్, చెంద్రాయుడు, కేశవ పాల్గొన్నారు.

ఆశీర్వాదం



వధూవరులతో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ప్రాప్తం యాకోబ్ కుమారుడు కళ్యాణ్ కుమార్, పవిత్రల వివాహానికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి హాజరై వారిని ఆశీర్వదించారు.

పవిత్ర మక్కాలో ప్రార్థనలు



కడప కల్చరల్ : ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు జన్మ ధన్యం చేసుకునేందుకు దర్శించే మక్కా పవిత్ర ప్రదేశంలో డిప్యూటీ సీఎం అంజద్‌బాషా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మక్కాకు చేరుకున్న ఆయన సహచరులు, గురువుల సహకారంతో పవిత్ర కాబాను దర్శించుకుని ప్రార్థనలు చేశారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ హనీఫ్ బాబా

ప్రొద్దుటూరు క్రైం : జగనన్న సురక్ష-2 వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డీపీఎంఓ డాక్టర్ శశిభూషణ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని చెన్నమరాజుపల్లె సచివాలయం పరిధిలోని ప్రజలకు ప్రభుత్వ ప్రాథమిక అప్పర్‌ప్రైమరీ పాఠశాల వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఈ వైద్య శిబిరంలో 312 మంది ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు డాక్టర్లు హనీఫ్‌బాబా, సుదేష్ణ, హిమబిందు, కంటి డాక్టర్ రఘురామిరెడ్డి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీనివాసులు, ఏఓ బాలయ్య, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, సీహెచ్ఓ కృష్ణమ్మ, సూపర్‌వైజర్ బీఏ వరప్రసాద్, చంద్ర కళ, హెడ్మాస్టర్ సుబ్రహ్మణ్యం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లమాపురం గ్రామం, దొరసానిపల్లె గ్రామాల్లో గురువారం రాత్రి ఫైలేరియా వ్యాధికి సంబంధించి 195 రక్తనమూనాలను సేకరించినట్లు సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. వ్యక్తిగత, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, డ్రైడే పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రాజశేఖర్ పాల్గొన్నారు.

సాధికారత బస్సుయాత్రను విజయవంతం చేయండి

బద్వేలు అర్బన్ : ఈనెల 8న బద్వేలు పట్టణంలో నిర్వహించే సామాజిక సాధికారత బస్సుయాత్రను జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక నెల్లూరు రోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బద్వేలు మున్సిపాలిటీ, బద్వేలు రూరల్, గోపవరం, అట్లూరు, బి.కోడూరు మండలాల ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ బస్సు యాత్రకు నియోజకవర్గ వ్యాప్తంగా 20 వేల మంది బడుగు, బలహీన వర్గాల ప్రజలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, నగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ రమణమ్మ, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్య, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, కేశవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తా శ్రీరాములు, వైస్ చైర్మన్ ఎస్.సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డి, పోలిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఆయా మండలాల కన్వీనర్లు యద్దారెడ్డి, మల్లికార్జునరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు గోపాలస్వామి, సాయిక్రిష్ణ, జెడ్పీటీసీ పోలిరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింగమాలవెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం డైరీల ఆవిష్కరణ

బద్వేలు అర్బన్ : స్థానిక పోరుమామిళ్ల రోడ్డులోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన డైరీలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మీనాక్షిరెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు అవసరమైన జీఓలు, ఇన్‌కమ్ ట్యాక్స్ దరఖాస్తు విధానం వంటి వివరాలతో రూపొందించిన డైరీ విశ్రాంత ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే ప్రతి విశ్రాంత ఉద్యోగి జనవరి నెల నుండి ఫిబ్రవరి 22వ తేదీ వరకు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని, ఇందుకోసం కార్యాలయంలోనే ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి బ్రహ్మయ్య, అసోసియేట్ అధ్యక్షులు గంజికుంటపుల్లయ్య, కోశాధికారి గంగన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శి పిచ్చయ్య, ఉపాధ్యక్షులు రామసుబ్బారెడ్డి, ప్రసాద్, సుబ్బరాయుడు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి

ప్రొద్దుటూరు : ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలని నూతన ఈఆర్ఓ ఎ.చంద్రమోహన్ తెలిపారు. గతంలో ఈఆర్ఓగా పనిచేసిన రామమోహన్‌ను ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసింది. ఆయన స్థానంలో నియమించిన చంద్రమోహన్ శుక్రవారం సాయంత్రం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పనిచేయాలని తెలిపారు. మరణించిన వారి ఓట్లను తొలగించాలని సూచించారు. సమావేశంలో ఏఈఆర్ఓ నజీర్ అహ్మద్, డిప్యూటీ తహసీల్దార్ అజయ్‌బాబు పాల్గొన్నారు.

డీసీసీ బ్యాంక్ భవన నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజలో పాల్గొన్న ఆప్కాబ్ స్టేట్ చైర్మన్ ఝాన్సీ

పోరుమామిళ్ల : కమర్షియల్ బ్యాంకులకు పోటీగా డీసీసీ బ్యాంక్ అన్ని సదుపాయాలతో పనిచేస్తుందని ఆప్కాబ్ రాష్ట్ర చైర్మన్ ఎం.ఝాన్సీరాణి తెలిపారు. పోరుమామిళ్ల మండల కాంప్లెక్స్ ఆవరణలో డీసీసీ బ్యాంక్, సింగల్‌విండో, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఆప్కాబ్ రాష్ట్ర చైర్మన్ ఝాన్సీ భూమిపూజ చేశారు. అనంతరం వైస్ ఎంపీపీ సీఎం బాషా అధ్యక్షతన జరిగిన సభలో ఆప్కాబ్ రాష్ట్ర చైర్మన్ మాట్లాడుతూ రూ.74 లక్షల నాబార్డు నిధులతో ఇక్కడ డీసీసీ బ్రాంచి భవనం, సొసైటీ భవనానికి నిర్మాణం జరుగుతుందన్నారు. దశాబ్దాలుగా అద్దెభవనాల్లో ఉంటున్న బ్యాంకు, సింగల్‌విండోలకు త్వరలో స్వంత భవనం నిర్మాణమవుతుందన్నారు. సున్నా వడ్డీతో లక్ష రూపాయల రుణం, 33 పైసల వడ్డీతో రూ.3 లక్షల రుణం లభిస్తుందన్నారు. అతి తక్కువ వడ్డీతో సహకారబ్యాంకులో రుణం లభిస్తుందన్నారు. జిల్లాలో రూ.3 వేల కోట్లు రైతులకు రుణం ఇచ్చామన్నారు. దీర్ఘకాలిక రుణాలు రూ. 500 కోట్లు, స్వల్పకాలిక రుణాలు రూ. 700 కోట్లు, బంగారు రుణాలు, వాహన రుణాలు ఇచ్చామన్నారు. ఈ సంవత్సరం కొత్తగా 4 బ్యాంకులు మంజూరయ్యాయని, కలసపాడులో బ్యాంకు మంజూరుకు ప్రతిపాదనలు పంపించామన్నారు. సభలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ గతంలో సొసైటీల్లో ధనవంతులే డబ్బు తీసుకుని ఎగ్గొట్టడంవల్ల డీసీసీ బ్యాంకులు నిర్వీర్యమయ్యాయన్నారు. ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. పోరుమామిళ్ల మంచి ప్రాంతం, రుణసదుపాయం, లావాదేవీలు రూ. 300 కోట్లకు పెంచాలి. ఈ ప్రాంత రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. జిల్లాకు బ్రాంచీలు మంజూరయితే బద్వేలు నియోజకవర్గానికి ఒకటి ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధ, పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్ స్టేట్ సలహాదారు నాగార్జునరెడ్డి, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ శారదమ్మ, వైఎస్ ఎంపీపీ రాజశేఖర్, సింగిల్‌విండో అధ్యక్షులు వెంగల్‌రెడ్డి, యువజన నేత ఆదిత్యారెడ్డి, సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవికుమార్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ రమణారెడ్డి, సచివాలయాల కన్వీనర్ రమణారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ అల్లా, పార్టీ జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణరెడ్డి, రాళ్లపల్లె నరసింహులు, నాయుడు, హబీబ్, సీఈఓ రాజేంద్రప్రసాద్, సొసైటీ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా



సబ్‌స్టేషన్ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు



మైదుకూరు: సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

పోరుమామిళ్ల : అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలంటే నాణ్యమైన విద్యుత్ సప్లయి ఉండాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి రామాయపల్లెలో 33/11కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించి మాట్లాడారు. రామాయపల్లెలో సబ్‌స్టేషన్ ఏర్పాటుతో పట్టణానికి భారం తగ్గుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు క్వాలిటీ కరెంట్ సరఫరా అవుతుందన్నారు. పులివెందుల తరువాత బద్వేలు నియోజకవర్గంలో అత్యధిక సబ్‌స్టేషన్లు మంజూరయ్యాయన్నారు. ఆర్‌డీఎస్ సిస్టం కింద 6 నెలల్లో పాతలైన్లు, శిథిల విద్యుత్‌స్తంభాల మార్పు చేసి, త్రీఫేస్ విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. ఇందువల్ల గ్రామాలకు పట్టణాల్లో లాగా విద్యుత్ నిరంతరాయంగా సరఫరా అవుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, స్థలదాత కొండా ప్రసాదరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మి నారాయణరెడ్డి, ఎంపీటీసీ ఇస్సాక్, ఎస్ఈ రమణ, ఏడీఈ నాయక్, ఏఈఈ వెంకటమహేష్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరానే ధ్యేయం

మైదుకూరు : విద్యుత్ సరఫరా వల్ల ప్రభుత్వానికి పెద్దగా ఆదాయం రాకపోయినా రైతులకు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మండలంలోని తువ్వపల్లె కూడలి సమీపంలో శుక్రవారం రూ.3.05 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైదుకూరు మండలంలో ఇప్పటికే మూడు విద్యుత్ సబ్‌స్టేషన్లు ప్రారంభించామన్నారు. మరికొన్ని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, ఎంపీపీ థామస్, వైస్ ఎంపీపీ రఘురామిరెడ్డి, సర్పంచ్ చెన్నూరు ఓబయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు ఇంతియాజ్ ఖాన్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గల్లా నరసింహారెడ్డి, భరత్ కుమార్‌రెడ్డి, విద్యుత్ ఎస్ఈ రమణ, ఈఈ వెంకటరామిరెడ్డి, ఏడీఈ శ్రీనివాసరెడ్డి, ఏఈ రామభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

బి.కోడూరు : మండలంలోని మున్నెల్లి గ్రామ సమీపాన 33/11 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్‌ను శుక్రవారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు ప్రారంభించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విద్యుత్ ఉత్పత్తిలో మొదటిస్థానంలో నిలిపేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నారని, అందులో భాగంగానే బి.కోడూరు మండలంలో 40 మెగావాట్ల పవన విద్యుత్తు ఉత్పత్తిని, గోపవరం, కలసపాడు మండలాల్లో సోలార్ జనటిక్స్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పీఆర్‌ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ రమణారెడ్డి, ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.